క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం, అడివెంల గ్రామాల్లో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులను గురువారం ఏపీఓ చిలుక ఉపేందర్ పరిశీలించారు. కూలీల హాజరు నమోదు శాతం తెలుసుకొని వారితో మాట్లాడారు. వంద రోజుల పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. రోజుకు రూ. 300 వేతనం వచ్చేలా పనులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు లింగయ్య, గంగ, కూలీలు, మేట్లు పాల్గొన్నారు.

స్కావెంజర్లను నియమించాలి

పెన్‌పహాడ్ : పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించి పారిశుద్ధ్య సమస్య పరిష్కరించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ధరావత్ వస్రాం నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. స్కావెంజర్‌లు లేక పాఠశాలల్లో తరగతి గదులు, పాఠశాలల ఆవరణ, ఆట స్థలం, మూత్రశాలల పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయని అన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



సోమమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బెల్లంకొండ శ్రీరాములు మాతృమూర్తి బెల్లంకొండ సోమమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో గురువారం మృతురాలి కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు, దొంగరి యుగేందర్, వివిధ పార్టీ నాయకులు మిర్యాల వెంకటేశ్వర్లు, మామిడి అంజయ్య, జగన్, మామిడి వెంకటేశ్వర్లు, భూక్య సందీప్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న తూముల సురేష్‌రావు, తదితరులు

పెన్‌పహాడ్ : క్రీడలతో దేహ దారుఢ్యం పెంపొందుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని పెదగారకుంట తండాలో బొడ్రాయి 10వ వార్షికోత్సవం సందర్భంగా పీజీకేటీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బండి రామకృష్ణారెడ్డి, భూక్య సందీప్ రాథోడ్, మామిడి వెంకటేశ్వర్లు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ రాజీనామా

నూతనకల్ : మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన రేషన్ డీలర్ పబ్బతి తిరుమలయ్య రాజీనామా చేశారు. గురువారం తన రాజీనామా లేఖను సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్‌కు అందజేసినట్లు ఆయన తెలిపారు. వయోభారం వలన సమయానుకూలంగా విధులు నిర్వర్తించలేకపోవడంతో రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

11, 12 తేదీల్లో రాజకీయ శిక్షణ తరగతులు

హుజూర్‌నగర్ : మండలంలోని శ్రీనివాసపురంలో ఈ నెల 11, 12 తేదీల్లో నిర్వహించబోయే సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దుర్గి బ్రహ్మం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. గురువారం హుజూర్‌గనగర్‌లోని అమరవీరుల స్మారక భవనంలో వారు శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. హుజూర్‌నగర్ పట్టణం, మండలం, మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి మండలాల పార్టీ సభ్యులకు మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరమల్లు, పి.వెంకటనారాయణ, టి.వీరయ్య, ఆర్.వీరస్వామి, సీహెచ్.పర్వతాలు, పి.వీరబాబు, ఎస్.వెంకన్న, జి.శ్రీను, వై.సోమయ్య, ఐ.తిరపయ్య, వి.గోవిందు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాటం

మేళ్లచెరువు : పేదల పక్షాన సీపీఎం నిరంతర పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ మండల కార్యదర్శి వట్టెపు సైదులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11, 12 తేదీల్లో హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామంలో పార్టీ గ్రామ శాఖ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండు సైదులు, మరియమ్మ, బి.సైదులు, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య



తిరుమలగిరి : బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



పెన్‌పహాడ్ : అనాజపురంలో..

తిరుమలగిరి : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీనివాస్ కోరారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని గురువారం బడి బాట కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిస్తే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, యూనిఫాం అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, ఉపేంద్ర, జానయ్య, రవీందర్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు మండల వ్యాప్తంగా గురువారం బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్, పీఎస్‌ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ర్యాలీ జరిపి ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే బడి బాట ప్రతిజ్ఞ చేశారు. అర్వపల్లిలో కూడా ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తిమ్మాపురం కాంప్లెక్స్ హెచ్‌ఎం వర్ధెల్లి కృష్ణయ్య, హెచ్‌ఎంలు రవీందర్‌రెడ్డి, సీహెచ్. నర్సయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్‌లు శైలజ, స్వప్న పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి పి.ధారాసింగ్ అన్నారు. బుధవారం మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పేద, మధ్యతరగతి వారు ప్రైవేటు పాఠశాలల మోజులో పడి అప్పుల పాలు కావొద్దని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో ..

బడిబాటను విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్: బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హెచ్‌ఎంలు వస్రాంనాయక్, సీహెచ్ రాములు కోరారు. గురువారం అనాజిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లింగాల ప్రాథమిక పాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

తుంగతుర్తి : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు యాకయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, జెడ్పీహెచ్ఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన బడి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సహదేవ్, హరికిషన్, వెలుగు రమేష్, శ్రీనివాస్, హరిత, కృష్ణవేణి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లలను బడిలో చేర్పించాలి

నూతనకల్ : బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హెచ్‌ఎం ఉయ్యాల ప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉండటం వలన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరం వెంకటయ్య, రావుల హన్మంతు, అయోధ్య, సురేష్, సైదులు, సమత తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : కోటపహాడ్‌లో..



తుంగతుర్తిలో..



నూతనకల్ : ఎర్రపహాడ్‌లో..

పిల్లలమర్రి ఆలయంలో ప్రత్యేక పూజలు



పిల్లలమర్రిలో పూజలు చేస్తున్న భక్తులు

సూర్యాపేట : మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీఎరకేశ్వర స్వామి ఆలయంలో శనీశ్వర జయంతి సందర్భంగా ఆలయ అర్చకుడు కోట్ల నందీశ్వర శర్మ గురువారం శని దేవునికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. పిల్లలమర్రి శివాలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శని విగ్రహానికి తైలాభిషేకం నిర్వహించి ప్రదక్షిణలు చేశారు. ఈ వేడుకల్లో ఆలయ సహాయ పూజారి, కమిటీ చైర్మన్ కోట్ల సైదులు, గడ్డం వెంకటేశ్వర్లు, భక్తులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీలో చేరిక



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న నాయకులు

భానుపురి : చివ్వెంల మండలం మోహిదీపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు గురువారం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ జిల్లా నాయకుడు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుకలు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం కారింగుల వెంకన్న మాట్లాడారు. మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా సూర్యాపేట పట్టణంలో పేదల పక్షాన ప్రజా ఉద్యమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ ఉద్యమాలకు ఆకర్షితులై అనేకమంది స్వచ్ఛందంగా పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎస్‌కె. వాజిద్, పార్టీ డివిజన్ నాయకులు పిడమర్తి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం



బోనాలతో వెళ్తున్న మహిళలు

అర్వపల్లి : మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ తృతీయ వార్షికోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. తొలుత జల బిందెలతో బొడ్రాయికి జలాభిషేకం చేశారు. ఆ తర్వాత బోనాల ఊరేగింపు నిర్వహించారు. అలాగే బొడ్రాయికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాల నర్సయ్య, గౌరమ్మ, తాందారపల్లి శ్రీనివాస్, బీబమ్మ, లింగయ్య, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడరూరల్ : వేసవి కాలంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని రియల్ ఎస్టేట్ వ్యాపారి షేక్.ఆదాం అన్నారు. కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వాలీబాల్ శిక్షణ శిబిరంలో క్రీడాకారులకు గురువారం వాలీబాల్స్‌ను అందజేసి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వారికి ఇష్టమైన క్రీడల్లో శిక్షణ ఇప్పించి ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో కోచ్ జూలూరు వీరభద్రం, చెరకు అశోక్, మంద శ్రీనివాసరావు, రంగిశెట్టి రంగా, ఈదుల కృష్ణయ్య, అలెక్స్, భాస్కర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలని వినతి



నాగారంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

నాగారం : ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై సకాలంలో అందించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ షాహిన్‌బేగంకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. జూన్ నెలలోపే రైతులకు రుణమాఫీ చేయాలని అన్నారు. రైతులకు యంత్ర పరికరాలను 50శాతం సబ్సిడీపై అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ ఫసల్ బీమా పథకం అందరికీ ఇవ్వాలని, ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. వడగండ్ల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపేట కాశయ్య, జాజుల సామేలు, భయ్యం లింగయ్య, యానాల సుధాకర్‌రెడ్డి, సంపేట కృష్ణమూర్తి, కడారి సైదులు, కాసం వీరయ్య, కొండం నాగరాజు, తాగేళ్లపల్లి విక్రమ్, పల్లెర్ల మల్లేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ భూముల కౌలుకు వేలం



మిర్యాలలో వేలం పాట నిర్వహిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ భూములకు దేవాదాయ శాఖ అధికారులు గురువారం వేలం పాట నిర్వహించారు. ఈఓ కుశలయ్య తెలిపిన వివరాల ప్రకారం.. దేవాలయానికి చెందిన 100.20 గుంటల భూమికి కౌలు వేలంపాట నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రామానికి చెందిన 9మంది రూ. లక్ష డిపాజిట్ చేసి వేలం పాడగా గ్రామానికి చెందిన కొంపెల్లి నాగరాజు రూ. 17లక్షల 40వేలకు వేలం దక్కించుకున్నారు. గత సంవత్సరం రూ.4లక్షల 10వేలకు వేలం రాగా ప్రస్తుతం రూ. 13లక్షల 30 వేలు అధికంగా సమకూరినట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుంగతుర్తి సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి, ఆత్మకూర్(ఎస్) మండలాల ఎస్‌ఐలు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రాంచందర్‌రావు, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, ఇరుగు కిరణ్, మాతంగి వెంకన్న, అనంతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫణిగిరి సీఎస్‌ఐ చర్చిలో ఆరాధన వేడుకలు



పాస్టర్ రత్నాకర్‌ను సన్మానిస్తున్న సంఘ సభ్యులు

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి సీఎస్‌ఐ చర్చిలో గుడి పండుగను(ఆరాధన వేడుకలు) గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ గ్రూప్ చైర్మన్ పురుషోత్తం ఆరాధన వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పాస్టర్ జి.రత్నాకర్ బదిలీపై వెళ్తుండటంతో వీడ్కోలు సామావేశం నిర్వహించి, ఆయనను సంఘ సభ్యులు, యూత్ సభ్యులు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి జయరాజ్, కర్నే మాణిక్యం, గ్రూప్ సెక్రటరీ కడారి సోమయ్య, జక్కుల రాజు, ముదిగొండ లాజర్, గోరెంట్ల లక్ష్మయ్య, మేడ యాదగిరి, చిలుకూరి కిరణ్, నీరుడు జోసెఫ్, యాట భాస్కర్, ముదిగొండ కలమ్మ, యాట వసంత, జయమ్మ, సంధ్య, యాదమ్మ, గీత, అరుణ్, కృప, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీకి చేరిన స్కూల్ యూనిఫాం



ఎమ్మార్సీలో యూనిఫాం అందజేస్తున్న సిబ్బంది

అర్వపల్లి : పాఠశాలలు పునః ప్రారంభం కాగానే పిల్లలకు కొత్త యూనిఫాం అందించాలనే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జాజిరెడ్డిగూడెం మండలంలో యూనిఫాం కుట్టు పనులు పూర్తయ్యాయి. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలలో మొత్తం 1,791మంది విద్యార్థులుండగా వీరందరికి ఒక్కో జత చొప్పున యూనిఫాం అందించనున్నారు. ఈ యూనిఫాంలను సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు కుట్టారు. కుట్టిన యూనిఫాంలను ఎమ్మార్సీకి చేర్చారు. ఈ నెల 12న పాఠశాలలు పునః ప్రారంభం కాగానే కొత్త దుస్తులను అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ బి.బాలునాయక్ తెలిపారు.

అనాథాశ్రమంలో అన్నదానం

నడిగూడెం : కోదాడ పట్టణంలో శనగల రాధాకృష్ణ స్వచ్ఛంద సంస్థకు చెందిన అనాథాశ్రమంలో నడిగూడేనికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మన్నెం నిరంజన్‌రెడ్డి తల్లిదండ్రులు వీరారెడ్డి, చంద్రమ్మ జ్ఞాపకార్థం గురువారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదాతను ఆ సంస్థ నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పందిటి వంశీ, మొలుగూరి సతీష్, ఆశ్రమ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా సెగ్రిగేషన్ షెడ్లు

- తడి, పొడి చెత్త సేకరణలో సిబ్బంది నిర్లక్ష్యం
- సేంద్రియ ఎరువు తయారీపై పట్టింపు కరువు
- రోడ్ల పక్కనే పేరుకుపోతున్న చెత్తా చెదారం



మున్యానాయక్ తండా శివారులో పడేసిన చెత్త



భీమ్లాతండాలో నిరుపయోగంగా మారిన సెగ్రిగేషన్ షెడ్డు

చివ్వెంల : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చాలనే ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మార్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో సెగ్రిగేషన్ షెడ్లను ఏర్పాటు చేసింది. చివ్వెంల మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో వీటి నిర్మాణం చేపట్టారు. ఒక్కో సెగ్రిగేషన్ షెడ్‌ను రూ.2.50 లక్షలతో నిర్మించారు. సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించిన సమయంలో వాటి ఫలితాలు బాగానే కనిపించాయి. తరువాత వాటి నిర్వహణ లేకపోవడంతో ప్రస్తుతం అధ్వానంగా మారాయి.

ఎక్కడపడితే అక్కడ చెత్త..

గ్రామాల్లో ఉదయం ఇంటింటికీ వెళ్లి ట్రాక్టర్ల ద్వారా సేకరించిన చెత్తను సెగ్రిగేషన్ షెడ్లకు తరలించాలి. కానీ పంచాయతీ కార్మికులు తడి, పొడి చెత్తను వేరు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. సేకరించిన చెత్తను కొన్ని గ్రామ పంచాయతీల్లో ఎక్కడ పడితే అక్కడ పాడేస్తున్నారు. అంతేకాకుండా వ్యర్థాలను కాల్చివేస్తున్నారు. సేంద్రియ ఎరువుల తయారీని వదిలేస్తూ గ్రామపంచాయతీల ఆదాయానికి అడ్డు పడుతున్నారు. సెగ్రిగేషన్ షెడ్లలోని సేంద్రియ ఎరువుల తయారీ తొట్లు పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి.

నిర్వహణ లోపం..

సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణను పంచాయతీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు కనిపించడంలేదు. ఉపాధిహామీ నిధులతో నిర్మాణాలు పూర్తి చేసిన బాధ్యులు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారు. నిర్వహణ లేకపోవడంతో సెగ్రిగేషన్ షెడ్లు అధ్వానంగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెగ్రిగేషన్ షెడ్లను వినియోగంలోకి తేవాలని.. తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుల తయారీ చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం

గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేరు చేసే విషయంలో అవగాహన కల్పించాం. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో తాగునీటి సరఫరాపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి పెడుతున్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువులను తయారు చేసేలా చూస్తాం.

– సీహెచ్. సంతోష్ కుమార్, ఎంపీడీఓ

భువనగిరి ఎంపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



హైదరాబాద్‌లో ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న తిరుమలగిరి కాంగ్రెస్ నాయకులు



ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న నాగారం మండల కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి : భువనగిరి పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని తిరుమలగిరి మండల కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, పేరాల వీరేష్, కందుకూరి అంబేద్కర్, భాస్కర్, కందుకూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం : భువనగిరి ఎంపీగా గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో గురువారం ఫణిగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సన్మానించారు. ఎంపీని కలిసిన వారిలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నాతి వెంకన్నగౌడ్, అంబటి శ్రీనివాస్, కల్లెట్లపెల్లి పెద్దరాములు, రమేష్ ఉన్నారు.

వర్షం.. ఈదురుగాలుల బీభత్సం



కుక్కడం గ్రామంలో ధ్వంసమైన కోళ్లఫాం



జి.కొత్తపల్లిలో ఓ ఇంటిపై కూలిన వేపచెట్టు

మద్దిరాల : మద్దిరాల మండల పరిధిలో బుధవారం అర్ధరాత్రి ఈదురుగాలలతో కూడిన వర్షం కురిసింది. ఈదురుగాలులకు రోడ్లవెంట చెట్లు కూలడంతో పాటు కుక్కడం గ్రామానికి చెందిన కుంచం వెంకన్న కోళ్లఫాం పైకప్పు, దాని చుట్టూ ఉన్న గోడలు కూలిపోయాయి. దీంతో తీవ్రం నష్టం వాటిల్లినట్లు గురువారం బాధితుడు వాపోయాడు. అదే విధంగా మండలంలోని జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన చిలకాని రంగయ్య ఇంటిపై వేపచెట్టు కూలింది. దీంతో ఇల్లు ధ్వంసమైంది.

పారా లీగల్ వలంటీర్‌గా మధుబాబు

మఠంపల్లి : హుజూర్‌నగర్ కోర్టు పరిధిలో పారా లీగల్ వలంటీర్‌గా మఠంపల్లికి చెందిన సామాజిక కార్యకర్త మీసాల మధుబాబు నియమితులయ్యారు. గురువారం సూర్యాపేటలో జడ్జి శ్రీవాణి చేతులమీదుగా ఐడీ కార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మధుబాబు విలేకరులతో మాట్లాడారు. న్యాయస్థానం పరిధిలోని ప్రజలకు లోక్‌అదాలత్‌తో పాటు తదితర విషయాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

వంద రోజుల పనిదినాలు కల్పించాలని వినతి

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ, మాచవరం గ్రామాల్లో కూలీలకు ఉపాధి హామీ పథకంలో ఏడాదికి 100 రోజుల పనిదినాలు కల్పించాలని మాజీ వార్డు సభ్యులు కందుకూరి నరసింహ, జొన్నలగడ్డ నాగరాజు, మేరిగ మట్టపల్లి కోరారు. ఈ మేరకు గురువారం ఎంపీపీ గూడెపు శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. పనులు కల్పించేందుకు కృషి చేస్తానని ఎంపీపీ వారికి హామీ ఇచ్చారు.

బీఆర్‌ఎస్ పార్టీ బీమా చెక్కు అందజేత

మునగాల : మునగాల మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త మాదాసు సైదయ్య ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో బీఆర్‌ఎస్ నుంచి మంజూరైన రూ.రెండు లక్షల బీమా చెక్కును గురువారం ముకుందాపురం గ్రామంలో మృతుడి భార్య జానమ్మకు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్రా సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. సైదయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నూకమళ్ల రామకృష్ణ, నర్రా ఇంద్రశేఖర్ రెడ్డి, దాసరాజు లక్ష్మయ్య, చెనగాని నర్సయ్య, ఉపేందర్‌రెడ్డి, తుమ్మల నాగయ్య, గోసుల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.